

శ్రీవారి గ్రామోత్సవం

ద్వారకాతిరుమల: ధనుర్మాస ఉత్సవాల్లో భాగంగా శ్రీవారు, అమ్మవార్లు, గోదాదేవి గ్రామోత్సవం నేత్రపర్వంగా సాగింది. అడుగడుగునా భక్తులు నీరాజనాలు అర్పించారు.



నేడు ఫుట్‌బాల్ పోటీలు

దెందులూరు: గోవన్నపాలెం ప్రభుత్వ వ్యాయామ కళాశాలలో నన్నయ వర్సిటీ అంతర్ కళాశాలల ఫుట్‌బాల్ పోటీలు గురువారం జరుగనున్నాయి.



కొనసాగిన రద్దీ

ఉంగుటూరు: కైకరంలో సుబ్రహ్మణ్య షష్ఠి తిరునాళ్లు ఉత్సాహంగా సాగుతున్నాయి. బుధవారం మధ్యాహ్నం నుంచి తిరునాళ్లకు భక్తుల రాక మరింత పెరిగింది.

న్యూస్‌రీల్

పేద విద్యార్థులకు అండగా..



జగనన్న విద్యాదీవెన చెక్కు అందిస్తున్న దృశ్యం

ఏలూరు(మెట్రో): జిల్లాలో జగనన్న విదేశీ విద్యాదీవెన, జగనన్న సివిల్ సర్వీసెస్ ప్రోత్సాహకం కింద 13 మంది విద్యార్థులకు రూ.86.93 లక్షల లబ్ధి చేకూరిందని కలెక్టర్ వె.ప్రసన్న వెంకటేష్ తెలిపారు. తాడేపల్లి నుంచి సీఎం జగన్ నిర్వహించిన కార్యక్రమాన్ని కలెక్టరేట్ నుంచి వర్చువల్‌గా వీక్షించిన అనంతరం ఆయన మాట్లాడారు. జిల్లాలో విదేశీ విద్యాదీవెన కింద 11 మంది విద్యార్థులకు రూ.84,93,077, సివిల్ సర్వీసెస్ ప్రోత్సాహకం కింద ఇద్దరికి రూ.2 లక్షల ఆర్థిక సాయాన్ని అందించామన్నారు. ఎస్సీ కేటగిరీలో అల్లాడి జ్యోతిర్మయికు రూ.7.14 లక్షలు, పెనుమాక ఉదయ నందితకు రూ.6 లక్షలు, ఈబీసీ కేటగిరీ కింద కొప్పుల వెంకటహరి చైతన్యకు రూ.2.93 లక్షలు, వడ్లపట్ల కిరణ్ నాగసాయికు రూ.4.39 లక్షలు, మద్దిపాటి మనోజ్‌కు రూ.3.88 లక్షలు, బోలి జగదీష్‌కు రూ.13.64 లక్షలు, బీసీ–బీ కేటగిరీ కింద సుంకర ఉదయ్ కిరణ్‌కు రూ.8.99 లక్షలు, బీసీ–డీ కేటగిరీ కింద తాడిపర్తి శ్రీలక్ష్మికి రూ.4.08 లక్షలు, జొన్నలగడ్డ నందినికి రూ.4.08 లక్షలు, ఆర్.సాయిసాత్విక్‌కు రూ.23.38 లక్షలు, కాపు సామాజిక వర్గానికి చెందిన పన్నూరి రాజీవ్‌కు రూ.6.40 లక్షలు ఆర్థిక ప్రయోజనం చేకూరిందన్నారు. అలాగే ప్రిలిమ్స్‌కు క్వాలిఫై అయిన కొమ్మిని విద్యాశ్రీ, బి.లలిత్ సాయి శ్రీరామ్‌కు ఒక్కొక్కరికీ రూ.లక్ష చొప్పున జగనన్న సివిల్ సర్వీసెస్ ప్రోత్సాహకం కింద అందించామన్నారు. జాయింట్ కలెక్టర్ బి.లావణ్యవేణి, సాంఘిక సంక్షేమ శాఖ జేడీ జయప్రకాష్, ఏలూరు ఆర్డీఓ ఎన్ఎస్‌కే ఖాజావలీ, కమిషనర్ ఎస్.వెంకటకృష్ణ, డీఎంహెచ్ఓ శర్మిష్ఠ, జెడ్పీ డిప్యూటీ సీఈఓ ఎస్.నిర్మలాజ్యోతి పాల్గొన్నారు.

సాంకేతికత.. డిజిటల్ బాట

టిప్‌'ట్యాబ్'గా..

- ప్రభుత్వ పాఠశాలల విద్యార్థులకు ట్యాబ్‌లు
- ఇప్పటికే డిజిటల్ తరగతుల నిర్వహణ
- సీఎం జగన్ పుట్టినరోజు కానుకగా నేడు అందజేత
- ఏలూరు, 'పశ్చిమ' జిల్లాల్లో 31,200 ట్యాబ్‌ల పంపిణీ



ఏలూరులో ట్యాబ్‌ల ద్వారా పాఠాలు ఆలకిస్తున్న విద్యార్థినులు (ఫైల్)

ఏలూరు (ఆర్ఆర్‌పేట): రాష్ట్రంలో ప్రభుత్వ విద్యారంగానికి పెద్దపీట వేస్తూ పేద విద్యార్థుల ఉన్నత చదువులే లక్ష్యంగా ముఖ్యమంత్రి వైఎస్ జగన్‌మోహన్‌రెడ్డి విప్లవాత్మక చర్యలు చేపట్టారు. ఇప్పటికే మనబడి–నాడు నేడు కార్యక్రమంలో కార్పొరేట్‌కు దీటుగా సర్కారీ బడులను తీర్చిదిద్దుతున్నారు. అలాగే అమ్మఒడి, జగనన్న విద్యా దీవెన, వసతి దీవెన, జగనన్న గోరుముద్ద వంటి పథకాలతో ప్రభుత్వ విద్యను బలోపేతం చేస్తున్నారు. దీంతోపాటు పేద పిల్లలకు సాంకేతిక విద్యను చేరువ చేసేలా గతేడాది నుంచి 8వ తరగతి విద్యార్థులకు ట్యాబ్‌లు అందజేసి బైజూస్ కంటెంట్‌తో పాఠాలను అందుబాటులోకి తీసుకువచ్చారు. అలాగే డిజిటల్ తరగతులను నిర్వహిస్తున్నారు. స్మార్ట్ టీవీ, ఇంటరాక్టివ్ ఫ్లాట్ ప్యానెల్స్ ద్వారా బోధన, డిజిటల్ క్లాస్‌రూమ్‌లు, వర్చువల్ క్లాస్ రూమ్‌లు, పెర్ఫెక్టివ్ అడాప్టివ్ లెర్నింగ్ ట్యాబ్‌లు ఇలా ఒక్కొక్కటిగా సాంకేతికతను చొప్పిస్తూ ప్రభుత్వ విద్యను శిఖరాలకు తీసుకువెళుతున్నారు. దీంతో విద్యార్థుల్లో అంతర్జాతీయ స్థాయి ప్రమాణాలతో అభ్యసనా సామర్థ్యాలు మెరుగుపడుతున్నాయి.

గతేడాది నుంచి.. విద్యార్థులకు ట్యాబ్‌ల పంపిణీకి గతేడాది శ్రీకారం చుట్టిన ప్రభుత్వం రెండో ఏడాది కూడా అందించాలని నిర్ణయించింది. ఏలూరు జిల్లాలో 398 ప్రభుత్వ పాఠశాలల్లో చదువుతున్న 17,410 మందిని ఈ ఏడాది అర్హులుగా గుర్తించారు. గతేడాది 18,370 మంది విద్యార్థులకు, 2,613 మంది ఉపాధ్యాయులకు ట్యాబ్‌లను పంపిణీ చేశారు. అలాగే పశ్చిమగోదావరి జిల్లాలో 276 పాఠశాలల్లో 13,790 మంది విద్యార్థులకు ఈ ఏడాది ట్యాబ్‌లు అందించనున్నారు. గతేడాది 14,353 మంది విద్యార్థులకు, 2373 మంది ఉపాధ్యాయులకు ట్యాబ్‌లు అందజేశారు. గతేడాది ట్యాబ్‌లు అందుకున్న విద్యార్థులు ఈ ఏడాదితో పాటు వచ్చే ఏడాది (10వ తరగతి పూర్తి చేసే) వరకూ ట్యాబ్‌లు వారి వద్దనే ఉంచుకునే వెసులుబాటును ప్రభుత్వం కల్పించింది.

సామర్థ్యం పెంచి.. విద్యార్థుల అవసరాన్ని దృష్టిలో పెట్టుకుని ట్యాబ్‌ల సామర్థ్యాన్ని పెంచారు. 8.7 అంగుళాల స్క్రీన్, 4 జీబీ ర్యామ్, 64 జీబీ రోమ్, 256 జీబీ ఎస్డీ కార్డు సామర్థ్యం గల ట్యాబ్‌లు అందించనున్నారు. ట్యాబ్‌ల కోసం గతేడాది ప్రభుత్వం రూ.101.64 కోట్లు వెచ్చించగా ఈ ఏడాది రూ.99.84 కోట్లు ఖర్చు చేసింది. అలాగే ట్యాబ్‌ల పర్యవేక్షణకు ప్రభుత్వం పర్యవేక్షక బృందాన్ని నియమించింది. మండలానికి ఇద్దరు ఉపాధ్యాయులకు ట్యాబ్ సాఫ్ట్‌వేర్ సమస్యలపై జిల్లా నోడల్ పర్సన్‌తో శిక్షణ ఇప్పించింది. విద్యార్థి అభ్యసనకు సంబంధించి వైఫై మేనేజర్, బైజూస్ కంటెంట్, డిక్షనరీ మాత్రమే ట్యాబ్‌లో అందుబాటులో ఉండేలా సాఫ్ట్‌వేర్‌లను ఇన్‌స్టాల్ చేస్తారు. ఇతర ఎటువంటి యాప్‌లను డౌన్‌లోడ్ చేసినా, ఇన్‌స్టాల్ చేసినా సంబంధిత ఉపాధ్యాయుడికి ఓటీపీ వచ్చేలా ట్యాబ్‌ల రూపకల్పన జరిగింది.

మరింత నాణ్యతతో ట్యాబ్‌లు



విద్యార్థులకు తలెత్తే సందేహాలను నివృత్తి చేసేలా ఆర్టిఫిషియల్ ఇంటెలిజెన్స్ (ఏఐ)తో పనిచేసే డౌట్ క్లియరెన్స్ యాప్ ఈ–యూట్యూబర్‌ను అందుబాటులో ఉంచారు. మరింత నాణ్యతతో ట్యాబ్‌లు ఉన్నాయి. ఎస్డీ కార్డు అనుసంధానం చేసిన ట్యాబ్‌తో పాటు విద్యార్థికి క్యూ ఆర్ కోడ్ ఉన్న కాగితం ఇస్తాం. సాంకేతిక సమస్య తలెత్తితే సమీప సచివాలయ డిజిటల్ అసిస్టెంట్ ద్వారా పరిష్కరించేలా హెచ్ఎంలు చర్యలు తీసుకోవాలని ఆదేశించాం. రెండో దశ తొలి విడతగా ఇప్పటికే 40 శాతం ట్యాబ్‌లు జిల్లాకు చేరాయి. మిగిలిన ట్యాబ్‌లను నెలాఖరు నాటికి పంపిణీ చేస్తాం.

– పి.శ్యామ్‌సుందర్, జిల్లా విద్యాశాఖాధికారి, ఏలూరు

ఆధార్ కార్డుతో ఉత్తర ద్వార దర్శనానికి రావాలి

ద్వారకాతిరుమల: ద్వారకాతిరుమల చినవెంకన్న ఉత్తర ద్వార దర్శనానికి విచ్చేసే ద్వారకాతిరుమల గ్రామస్తులు ఆధార్ కార్డు లేదా ఇతర గుర్తింపు కార్డును తప్పనిసరిగా తీసుకురావాలని ఆలయ ఈఓ వేంద్ర త్రినాథరావు సూచించారు. ఏటా మాదిరిగా గోవింద స్వాములు, స్థానికులకు ప్రత్యేక దర్శనం క్యూలైన్‌ను ఏర్పాటు చేశామన్నారు. ఈనెల 23న ఉత్తర ద్వార దర్శనానికి వచ్చే స్థానికులు ఆధార్ కార్డు లేదా ఏదైనా స్థానిక చిరునామా ఉన్న గుర్తింపు కార్డును తప్పక చూపి ఆలయంలోకి వెళ్లాలని అన్నారు.

23న ఏలూరులో జాబ్‌మేళా

ఏలూరు (టూటౌన్), ఏలూరు(మెట్రో): కలెక్టరేట్‌లోని సెట్‌వెల్ కార్యాలయంలో ఈనెల 23న జాబ్‌మేళా నిర్వహించనున్నట్టు జిల్లా ఉపాధి కల్పనాధికారి సి.మధుభూషణరావు గురువారం ఓ ప్రకటనలో తెలిపారు. బజాజ్ అలియాంజ్ లైఫ్ ఇన్సూరెన్స్, అపోలో ఫార్మసీ కంపెనీల ప్రతినిధులు హాజరవుతారని, సేల్స్ మేనేజర్, సీనియర్ సేల్స్ మేనేజర్, ఎగ్జిక్యూటివ్ మేనేజర్, ఫార్మసిస్ట్, అసిస్టెంట్ ఫార్మసిస్ట్, రిటైల్ ట్రైనీ అసోసియేట్ ఉద్యోగాలు భర్తీ చేస్తారని పేర్కొన్నారు. వివరాలకు సెల్ 88868 82032లో సంప్రదించాలన్నారు.

22న 'జగనన్నకు చెబుదాం'

ఏలూరు(మెట్రో): మండలస్థాయిలో జేకేసీ గ్రీవెన్స్ డే నిర్వహణలో భాగంగా ఈనెల 22న ముదినేపల్లి మండలంలో జగనన్నకు చెబుదాం కార్యక్రమాన్ని నిర్వహించనున్నట్టు కలెక్టర్ వె.ప్రసన్న వెంకటేష్ తెలిపారు. ముదినేపల్లిలోని గుడ్లవల్లేరు రోడ్డులో వీ కన్వెన్షన్ కల్యాణ మండపంలో ఉదయం 10 గంటలకు కార్యక్రమం ప్రారంభమవుతుందని, జిల్లా స్థాయి అధికారులు హాజరుకానున్నారని చెప్పారు.

రేపు శ్రీవారి క్షేత్రంలో గిరి ప్రదక్షిణ

- శరవేగంగా జరుగుతున్న ఏర్పాట్లు
- మధ్యాహ్నం 2 గంటలకు పాదుకా మండపం వద్ద ప్రారంభం
- 23న ఉదయం 4.30 నుంచి ఉత్తర ద్వార దర్శనం


శ్రీవారు, అమ్మవార్లు


గిరి ప్రదక్షిణ మార్గాన్ని చదును చేస్తున్న రోలర్


శ్రీవారి ధర్మ ప్రచార రథం

ద్వారకాతిరుమల: శ్రీవారి గిరి ప్రదక్షిణ మహోత్సవం ఈనెల 22న నేత్రపర్వంగా జరగనుంది. స్వామివారి వైభవాన్ని చాటేలా గజ, అశ్వ, వృషభ సేవలు, మేళతాళాలు, మంగళ వాయిద్యాలు, అర్చకులు, పండితులు, ఆగమ విద్యార్థుల వేద మంత్రోచ్ఛరణలు, భక్తుల గోవింద నామస్మరణలు, శ్రీవారి ధర్మ ప్రచార రథం, కోలాట భజనల నడుమ శుక్రవారం ఈ వేడుకను వైభవంగా నిర్వహించేందుకు దేవస్థానం అన్ని ఏర్పాట్లు చేస్తోంది. ప్రతి ఏటా ముక్కోటి ఏకాదశి పర్వదినం ముందు రోజు ఈ ఉత్సవాన్ని జరపడం సంప్రదాయంగా వస్తోంది. ఈ క్రమంలోనే ఈ ఏడు కూడా గిరి ప్రదక్షిణను అంగరంగ వైభవంగా జరపనున్నారు. మరుసటి రోజు 23న జరగనున్న స్వామివారి ఉత్తర ద్వార దర్శనానికి క్షేత్రంలో శరవేగంగా ఏర్పాట్లు జరుగుతున్నాయి. ఈ పనులను ఆలయ ఈఈ వేండ్ర త్రినాథరావు, ఈఈ డీవీ భాస్కర్‌లు పర్యవేక్షిస్తున్నారు. శ్రీవారి గిరి ప్రదక్షిణ వేడుక శుక్రవారం మధ్యాహ్నం 2 గంటల నుంచి జరగనుంది. తొలుత స్వామివారి పాదుకా మండపం వద్ద ఈ కార్యక్రమాన్ని ఆలయ అధికారులు కొబ్బరికాయలు కొట్టి ప్రారంభిస్తారు. అనంతరం ఈ యాత్ర మల్లేశ్వరం (దొరసానిపాడు రోడ్డు) మీదుగా కొండపైకి చేరుతుంది. అక్కడి నుంచి ఉగాది మండపం మీదుగా తిరిగి ఆలయానికి చేరుకుంటుంది. ఆ తరువాత ఈ గిరి ప్రదక్షిణలో పాల్గొన్న భక్తులందరికీ ఆలయ అధికారులు స్వామివారి నిజరూప దర్శన భాగ్యాన్ని కల్పిస్తారు. మరుసటి రోజు 23న ఉదయం 4.30 గంటల నుంచి శ్రీవారు ఉత్తర ద్వారం వద్ద భక్తులకు దర్శనమిస్తారు.

భక్తులకు అందే సేవలు ఇవీ..

5 కిలోమీటర్లు మేర సాగే ఈ గిరి ప్రదక్షిణలో భక్తులకు దేవస్థానం అన్ని సౌకర్యాలను కల్పించనుంది. మార్గం మధ్యలో మంచినీళ్లు, పండ్లు, టిఫిన్లు, టీలు అందించేలా ఆలయ అధికారులు ఏర్పాట్లు చేస్తున్నారు. అంబులెన్స్‌ను, నడవలేని భక్తుల సౌకర్యార్థం దేవస్థానం ఉచిత బస్సును ఏర్పాటు చేయనుంది.

జరుగుతున్న ఏర్పాట్లు ఇవీ..

గిరి ప్రదక్షిణ నిమిత్తం కొండ చుట్టూ 5 కిలోమీటర్ల మేర రోడ్డుకు మరమ్మతులు చేసి శుభ్రం చేస్తున్నారు. భక్తులు సేదతీరేందుకు మార్గ మధ్యంలో టెంట్లు నిర్మించనున్నారు. భక్తులు శ్రీవారిని దర్శించేందుకు వీలుగా ఆలయ ఆవరణలో తాత్కాలిక క్యూలైన్లను నిర్మిస్తున్నారు. ఉత్తర ద్వారాలను ముస్తాబు చేయడంతో పాటు, విద్యుద్దీప అలంకారాల పనులు తుది దశకు చేరుకున్నాయి. గోవింద స్వాములు ఇరుముడులు సమర్పించే ప్రాంతంలో తాత్కాలిక పందిళ్లను, హోమగుండాన్ని నిర్మించనున్నారు.

ఆంజనేయస్వామి ఆలయ శిఖర ప్రతిష్ఠ


గోపినాథపట్నంలో జలాదివాసంలో క్షీరాభిషేకం చేస్తున్న మంత్రి కొట్టు సత్యనారాయణ

ఉంగుటూరు : గోపినాథపట్నం ఆంజనేయ స్వామి ఆలయ శిఖర ప్రతిష్ఠ మహోత్సవం బుధవారం నిర్వహించారు. దేవదాయ శాఖ మంత్రి కొట్టు సత్యనారాయణ, కొట్టు తాతాజీ దంపతులు పూజల్లో పాల్గొన్నారు. శిఖర ప్రతిష్ఠ అంకురార్పణ మంగళవారం సాయంత్రం జరిగింది. బుధవారం ఉదయం నుంచి పంచాగ్ని ప్రణయనం, శిఖరానికి జలాది క్షీరాదివాసం, శైనాదివాసం, మహాశాంతి హోమం నిర్వహించారు. ఆలయాన్ని ఇటీవల రాతితో నిర్మించి, విగ్రహ ప్రతిష్ఠ మహోత్సవం వైభవంగా నిర్వహించిన విషయం తెలిసిందే. గురువారం ఉదయం 9 గంటల సమయంలో శిఖర ప్రతిష్ఠ చేయనున్నారు. మహాకుంభాభిషేకం నిర్వహిస్తున్నట్లు మంత్రి వెల్లడించారు. వేలాది మందికి భోజనాలు ఏర్పాట్లు చేసినట్లు తెలిపారు.

క్లుప్తంగా

స్త్రీ నిధి డైరెక్టర్‌గా కృపామణి



కొయ్యలగూడెం: ఆంధ్రప్రదేశ్ స్త్రీ నిధి రాష్ట్ర డైరెక్టర్‌గా తోట కృపామణి నియమితులయ్యారు. ఈ మేరకు స్త్రీ నిధి ఎండీ నాంచారయ్య ఆదేశాలు జారీ చేశారు. కొయ్యలగూడెం మండలం కనకాద్రిపురం గ్రామానికి చెందిన తోట కృపామణి ఇప్పటికే కొయ్యలగూడెం మండల మహిళా సమాఖ్య అధ్యక్షురాలిగా ఉన్నారు. ఏలూరు జిల్లా నుంచి రాష్ట్ర డైరెక్టర్‌గా తోట కృపామణిని ఎంపిక చేశారు. తాను మరింత బాధ్యతతో పని చేసి మహిళల ఆర్థికాభివృద్ధికి పాటు పడతానని కృపామణి అన్నారు. ఈ అవకాశం కల్పించిన కలెక్టర్ ప్రసన్న వెంకటేష్, డీఆర్‌డీఏ ప్రాజెక్టు డైరెక్టర్ విజయ్‌రాజు, డీఆర్‌పీలు విజయ కుమారి, అనిత, స్త్రీనిధి రీజనల్ మేనేజర్ శశి కుమార్‌కు ఆమె ధన్యవాదాలు తెలిపారు.

మోసానికి పాల్పడుతున్న బాలుడి పట్టివేత

కామవరపుకోట: గత కొన్ని నెలలుగా కామవరపుకోటలో షాపు యజమానులను మోసం చేస్తున్న మహారాష్ట్రకు చెందిన ముఠాలోని బాలుడిని గ్రామస్తులు పట్టుకుని తడికలపూడి పోలీసులకు అప్పగించారు. గ్రామస్తుల తెలిపిన వివరాల ప్రకారం గత కొన్ని నెలలుగా ఇతర రాష్ట్రాలకు చెందిన యువకులు షాపు దగ్గరకు వచ్చి యజమానులను రకరకాల వస్తువులు కావాలని తికమక పెట్టి.. 500 నోటు ఇచ్చినట్లుగానే నమ్మించి, తిరిగి డబ్బులు వసూలు చేసి తీసుకెళ్తున్నట్లు తెలిపారు. గత గురువారం ఇదే తరహాలో ఒక యువకుడు సుమారు 15 షాపుల వద్ద మోసానికి పాల్పడినట్లు తెలిపారు. బుధవారం స్థానిక సెయింట్ మేరీ స్కూల్ ఎదురుగా గల షాప్ దగ్గరకు ఆ బాలుడు వెళ్లగా.. గ్రామస్తులు పట్టుకుని పోలీసులకు అప్పగించారు.

ఉత్సాహంగా అథ్లెటిక్స్ పోటీలు


పోటీల్లో గెలుపొంది సర్టిఫికెట్లు అందుకున్న అథ్లెట్లు

ఏలూరు రూరల్: బుధవారం ఏలూరు అల్లూరి సీతారామరాజు స్టేడియంలో ఏలూరు జిల్లా అథ్లెటిక్స్ చాంపియన్‌షిప్ పోటీలు జరిగాయి. పురుషులు, మహిళల విభాగంతో పాటు అండర్ 16 నుంచి 20 ఏళ్ల విభాగం వరకూ బాలబాలికలకు వేర్వేరుగా పోటీలు నిర్వహించారు. ఇందులో 400 మీటర్ల పరుగు పందెంతో పాటు 2, 4, 6, 8 కిలోమీటర్ల క్రాస్ కంట్రీ పరుగుతో పాటు జావెలిన్ త్రో పోటీలు ఉన్నాయి. పలు ప్రాంతాల నుంచి వచ్చిన అథ్లెట్లు ఉత్సాహంగా పోటీల్లో పాల్గొన్నారు. గెలుపొందిన విజేతలకు నిర్వాహకులు సర్టిఫికెట్లు, మెడల్స్ అందజేశారు. ఈ పోటీల్లో పాల్గొని విజయం సాధించిన అథ్లెట్లు జనవరిలో గుజరాత్‌లో జరగబోయే ఆల్ ఇండియా ఇంటర్ డిస్ట్రిక్ట్ పోటీల్లో పాల్గొంటారని వెల్లడించారు.

● గడపగడపకు సంక్షేమం


ఏలూరు టౌన్: ఏలూరు 28వ డివిజన్‌లో గడపగడపకు మన ప్రభుత్వం కార్యక్రమంలో వృద్ధురాలిని ఆప్యాయంగా పలకరిస్తున్న ఎమ్మెల్యే ఆళ్ల నాని


గణపవరం: మొయ్యేరులో మహిళలకు సంక్షేమ పథకాల బ్రోచర్ అందచేస్తున్న ఎమ్మెల్యే వాసుబాబు

ఘనంగా సెమీ క్రిస్మస్ వేడుకలు


సెమీ క్రిస్మస్ వేడుకల్లో పాల్గొన్న కలెక్టర్ వె.ప్రసన్న వెంకటేష్

ఏలూరు(మెట్రో): జీవితంలో ఏ సందర్భంలోనైనా విశ్వాసంతో ముందుకు వెళితే, వారి వెంట దేవుడు అండగా ఉంటాడని, బైబిల్ కూడా అదే బోధిస్తోందని కలెక్టర్ వె.ప్రసన్న వెంకటేష్ అన్నారు. సెమీ క్రిస్మస్ కార్యక్రమంలో భాగంగా ఏలూరు జిల్లా మైనారిటీ సంక్షేమ శాఖ ఆధ్వర్యంలో బుధవారం రాత్రి కలెక్టరేట్ గోదావరి సమావేశ మందిరంలో 'హై టీ' కార్యక్రమం ఘనంగా జరిగింది. ముందు ప్రార్థనా కార్యక్రమాన్ని రెవరెండ్ వి. మిల్టన్ నిర్వహించారు. ఈ సందర్భంగా జిల్లా కలెక్టర్ మాట్లాడుతూ గతం మర్చిపోకుండా అహంకారం చూపించని వారిని దేవుడు ఉన్నతస్థానంలో నిలుపుతాడన్నారు. సీనియర్ బిషప్ ఎబినేజర్ శాస్త్రి ప్రత్యేక ప్రార్థనలు నిర్వహించారు. చింతలపూడి ఎమ్మెల్యే ఉన్నమట్ల ఎలీజా మాట్లాడుతూ ఒకరిపట్ల ఒకరు ప్రేమగా ఉంటే సమాజం శాంతిమయం అవుతుందన్నారు. ఈ సందర్భంగా విద్యార్థులతో కలిసి కలెక్టర్, ఎలీజా కేక్ కట్ చేసి సెమీ క్రిస్మస్ వేడుకలు నిర్వహించారు. గుడ్ సమారిటన్ కాన్సర్ ఆసుపత్రికి చెందిన ఫాదర్ రవిబాబును ఘనంగా సత్కరించారు. ఫాదర్ మైకేల్ ముగింపు ప్రార్థన నిర్వహించారు. కార్యక్రమాన్ని జిల్లా మైనారిటీ సంక్షేమ శాఖ అధికారి ఎస్.ఎస్.కృపావరం నిర్వహించారు. డీఆర్‌డీఏ పీడీ ఆర్.విజయరాజు, డీఈఓ శ్యాం సుందర్ తదితరులు క్రిస్మస్ సందేశాన్ని అందించారు. సబ్ కలెక్టర్ ఆదర్శ్ రాజేంద్రన్, అసిస్టెంట్ ట్రైనీ కలెక్టర్ టి.శ్రీపూజ, గృహనిర్మాణ శాఖ పీడీ కె.రవికుమార్, జిల్లా పంచాయతీ అధికారి తూతిక విశ్వనాథ్, సోషల్ వెల్ఫేర్ జేడీ జయప్రకాష్, డీఎంహెచ్ఓ డా.ఎస్.శర్మిష్ట తదితరులు పాల్గొన్నారు.

బోల్తా పడిన ఆర్టీసీ బస్సు

- ఇద్దరు మృతి.. ఆరుగురికి స్వల్ప గాయాలు
- బాధితులు కైకలూరు ఆస్పత్రికి తరలింపు


శ్రీదేవి, మృతురాలు


అర్జునరావు (ఫైల్)


బస్సు ప్రమాద ఘటన దృశ్యం


బాధిత కుటుంబాన్ని పరామర్శిస్తున్న ఎమ్మెల్యే డీఎన్నార్, ఎమ్మెల్సీ జయమంగళ


అర్జునరావు మృతదేహాన్ని బయటకు తీస్తున్న పోలీసులు

కైకలూరు/మండవల్లి : అతివేగం, ద్విచక్రవాహనదారుడిని తప్పించే క్రమంలో ఆర్టీసీ బస్సు బోదెలో బోల్తా పడడంతో ఇద్దరు మృతిచెందారు. ఏలూరు – కైకలూరు రహదారిలో మండవల్లి మండలం కాకతీయనగర్ వద్ద బుధవారం జరిగిన ఈ ఘటనలో బస్సు చక్రాల కింద పడి అదే మండలం కాకతీయనగర్‌కు చెందిన కేతా అర్జునరావు(58), బోదెలో పడి భైరవపట్నంకు చెందిన చింత శ్రీదేవి(50) మరణించారు. ఏలూరు నుంచి నరసాపురం వెళ్తున్న పల్లెవెలుగు బస్సులో మొత్తం 65 మంది ప్రయాణికులు ఉన్నారు. కాకతీయనగర్ సమీపంలో బస్సుకు ఎదురుగా అర్జునరావు మోపెడ్‌పై వస్తుండగా.. అతనిని ఢీకొట్టిన బస్సు అదుపు తప్పి పక్కనే బోదెలో పడింది. అర్జునరావు అక్కడికక్కడే మృతి చెందాడు. శ్రీదేవిని ఆస్పత్రికి తరలించినా.. నీటిని తాగడంతో ఊపిరి ఆడక మృతి చెందింది. ఈ ఘటనలో బాగాల సత్యవతి(40) చాటపర్రు, గుబ్బల సారిక(35) పాలకొల్లు, బండి అన్నపూర్ణ(60) పాలకొల్లు, గడియాల శ్రీను(30) వేములదీవి, గడియాల స్వాతి(28) వేములదీవి, నక్కా రజనీ(40) సోమేశ్వరం కాలనీకి చెందిన వారికి స్వల్పగాయాలయ్యాయి. వారు ఆస్పత్రిలో చికిత్స పొందుతున్నారు. బస్సు డ్రైవర్ అతి వేగమే ప్రమాదానికి కారణమని ప్రయాణికులు తెలిపారు.

తక్షణం స్పందించిన ప్రజాప్రతినిధులు

విషయం తెలుసుకుని ఎమ్మెల్యే దూలం నాగేశ్వరరావు(డీఎన్నార్), ఎమ్మెల్సీ జయమంగళ వెంకటరమణ హుటాహుటిన అక్కడకు చేరుకున్నారు. క్షతగాత్రులను ఎమ్మెల్సీ వాహనంలో కైకలూరు ఆస్పత్రికి తరలించారు. ఎమ్మెల్యే కుమారుడు దూలం శ్యామ్ ఫణికుమార్ క్షతగాత్రులకు అల్పాహారం, తాగునీటిని అందచేశారు. ఆర్డీవో ఖాజావలి, ఏలూరు ఆర్టీసీ డిపో మేనేజరు డి.వాణి, తహసీల్దార్లు మురళీకృష్ణ, రాజ్‌కుమార్, ఆస్పత్రి సూపరింటెండెంటు దుర్గాప్రసాద్, క్షతగాత్రులను పరామర్శించారు. మృతుడు అర్జునరావు భార్య మృతిచెందగా నలుగురు కుమార్తెలున్నారు. భైరవపట్నంకు చెందిన చింత శ్రీదేవి భర్త మానసిక సమస్యతో బాధపడుతున్నాడు. పిల్లలు లేరు. పదేళ్ల పాపను దత్తత తీసుకున్నారు.

ఓటు నిర్భయంగా వేసేలా భరోసా కల్పించాలి

ఏలూరు జిల్లా ఎస్పీ మేరీ ప్రశాంతి

ఏలూరు టౌన్: రాబోయే సార్వత్రిక ఎన్నికల నేపథ్యంలో ప్రజలు వారి ఓటు హక్కును నిర్భయంగా, నిష్పక్షపాతంగా వినియోగించుకునేలా భరోసా కల్పించాల్సిన బాధ్యత పోలీస్ వ్యవస్థపై ఉందని జిల్లా ఎస్పీ డి.మేరీ ప్రశాంతి అన్నారు. ఏలూరు అమీనాపేటలోని సురేష్ చంద్రబహుగుణ ఇంగ్లీష్ మీడియం స్కూల్లో సెక్టార్ పోలీస్ అధికారులతో ప్రత్యేకంగా సమావేశాన్ని నిర్వహించారు. ఈ సందర్భంగా ఎస్పీ మాట్లాడుతూ.. సెక్టార్ పోలీస్ అధికారులు వారికి కేటాయించిన ప్రాంతాల్లో క్షేత్రస్థాయిలో పరిశీలన చేసి ఆయా ప్రాంతాల్లో పరిస్థితులను క్షుణ్ణంగా అవగాహన చేసుకోవాలని చెప్పారు. ప్రజలు స్వేచ్ఛగా ఓటు హక్కును వినియోగించుకునే పరిస్థితులను పోలీస్ వ్యవస్థ కల్పించాలని చెప్పారు.

లింక్ క్లిక్ చేస్తే సొమ్ములు మాయం

జంగారెడ్డిగూడెం: తన బ్యాంకు అకౌంట్ నుంచి గుర్తు తెలియని వ్యక్తులు నగదును చోరీ చేసినట్లు బాధితుడు జంగారెడ్డిగూడెంకు చెందిన పి.వసంత్‌కుమార్ ఫిర్యాదు మేరకు కేసు నమోదు చేసి హెచ్‌సీ పీసీహెచ్ శ్రీనివాసరెడ్డి తెలిపారు. వసంత్‌కుమార్‌కు ఈనెల 14వ తేదీన ఒక నెంబరు నుంచి పాన్‌కార్డు కేవైసీ చేయాలి లేకపోతే ఎస్‌బీఐ అకౌంట్ బ్లాక్ అవుతుందని మెసేజ్ వచ్చిందన్నారు. దీంతో వివరాలు తెలుసుకునేందుకు సదరు మెసేజ్‌లోని లింక్‌ను క్లిక్‌చేశాడన్నారు. అదే రోజు సాయంత్రం వసంత్‌కుమార్ అకౌంట్‌నుంచి రూ.50 వేలు డ్రా అయినట్లు మేసేజ్ వచ్చింది. వసంత్‌కుమార్ సైబర్ క్రైమ్‌కు ఫిర్యాదు చేయగా, కేసు నమోదు చేసి దర్యాప్తు చేస్తున్నట్లు హెచ్‌సీ తెలిపారు.

26 నుంచి 'ఆడుదాం ఆంధ్ర'

ఏలూరు(మెట్రో): జిల్లాలో ఈ నెల 26 నుంచి నిర్వహించే ఆడుదాం ఆంధ్ర టోర్నమెంట్ నిర్వహణకు పూర్తిస్థాయిలో సన్నద్ధమైనట్లు కలెక్టర్ వె.ప్రసన్న వెంకటేష్ చెప్పారు. తాడేపల్లిలోని సీఎం క్యాంపు కార్యాలయం నుంచి బుధవారం ఆడుదాం ఆంధ్ర కార్యక్రమంపై ముఖ్యమంత్రి వైఎస్ జగన్ మోహన్ రెడ్డి వీడియో కాన్ఫరెన్స్ నిర్వహించారు. ఈ కాన్ఫరెన్స్‌కు కలెక్టరేట్ వీసీ హాలు నుంచి కలెక్టర్ వె.ప్రసన్న వెంకటేష్, జాయింట్ కలెక్టర్ బి.లావణ్యవేణి, ఆర్డీఓ ఎన్.ఎస్.కె. ఖాజావలి తదితరులు పాల్గొన్నారు. సమావేశం అనంతరం కలెక్టర్ వె. ప్రసన్న వెంకటేష్ మాట్లాడుతూ ఆడుదాం ఆంధ్ర టోర్నమెంట్‌కు సంబంధించి గ్రామ స్థాయి నుంచి రాష్ట్ర స్థాయి వరకు క్రికెట్, వాలీబాల్, బ్యాడ్మింటన్, కబడీ, ఖోఖో వంటి క్రీడా పోటీలను నిర్వహిస్తారన్నారు. పోటీల నిమిత్తం ఇంత వరకు 1,42,347 మంది తమ పేర్లను రిజిస్ట్రేషన్ చేయించుకున్నారన్నారు. వీరిలో 88,029 మంది పురుషులు, 54,318 మంది మహిళలు ఉన్నారన్నారు. పోటీల నిర్వహణకు జిల్లా వ్యాప్తంగా 318 ఆట స్థలాలను గుర్తించామన్నారు. పోటీలకు సంబంధించిన కిట్లను ఇప్పటికే ఆయా కేంద్రాలకు పంపిణీ చేశామన్నారు. నియోజకవర్గ, జిల్లా, రాష్ట్ర స్థాయిల్లో నగదు బహుమతులు కూడా అందిస్తామన్నారు.

సత్యసాయి ఆశ్రమం నుంచి బాలిక అదృశ్యం

ద్వారకాతిరుమల: సత్యసాయి ఆశ్రమంలోని ఒక బాలిక అదృశ్యంపై బుధవారం కేసు నమోదు చేసినట్టు ఎస్సై టి.సుధీర్ తెలిపారు. భీమవరంలోని చెక్కవారి వీధికి చెందిన 11 ఏళ్ల బాలిక మండలంలోని సీహెచ్ పోతేపల్లి గ్రామంలోని శ్రీ సత్యసాయి అనాథ బాలికల ఆశ్రమంలో ఉంటోంది. ఈనెల 14న బాలిక ఆశ్రమం నుంచి వెళ్లపోయిందని.. చుట్టుపక్కల వెదికినా ఆచూకీ తెలియలేదని ఆశ్రమం నిర్వాహకులు స్థానిక పోలీస్టేషన్‌లో ఫిర్యాదు చేశారు. దీనిపై ఎస్సై సుధీర్ కేసు నమోదు చేసి దర్యాప్తు చేపట్టారు.

SBI స్టేట్ బ్యాంక్ ఆఫ్ ఇండియా

ఏలూరు మెయిన్ బ్రాంచ్ (00836), ఏలూరు, ఏలూరు జిల్లా

స్వాధీనత ప్రకటన (స్థిరాస్తి కొరకు)

(సెక్యూరిటీ ఇంటరెస్ట్ (ఎన్‌ఫోర్స్‌మెంట్) రూల్స్, 2002 రూల్ 8(1) & 8(2) క్రింద)

ఇందుమూలముగా, స్టేట్ బ్యాంక్ ఆఫ్ ఇండియా, ఏలూరు మెయిన్ బ్రాంచ్, ఏలూరు, ఏలూరు, జిల్లా యొక్క అధీకృత అధికారి అయిన ఈ దిగువ సంతకందారుడు సెక్యూరిటైజేషన్ అండ్ రీకన్‌స్ట్రక్షన్ ఆఫ్ ఫైనాన్షియల్ అసెట్స్ అండ్ ఎన్‌ఫోర్స్‌మెంట్ ఆఫ్ సెక్యూరిటీ ఇంటరెస్ట్ యాక్ట్, 2002 ప్రకారము మరియు సెక్యూరిటీ ఇంటరెస్ట్ (ఎన్‌ఫోర్స్‌మెంట్) రూల్స్, 2002 నందలి రూలు 3తో చదివే సదరు సెక్షన్ 13(12) ప్రకారము సంక్రమించిన అధికారములతో **ఋణగ్రహీతలు : 1వ దరఖాస్తుదారు : శ్రీమతి మైలవరపు వెంకట కనక దుర్గ లక్ష్మి, భర్త :** ప్రభాకర రావు, ఇంటి.నెం.6బి-2-70/బి, పోణంగి రోడ్, దక్షిణ వీధి, పెద్దమ్మవారి గుడి దగ్గర, ఏలూరు, పశ్చిమ గోదావరి జిల్లా, **2వ దరఖాస్తుదారు : శ్రీ మైలవరపు వెంకట రామ కుమార్, తండ్రి :** ప్రభాకర రావు, ఇంటి నెం. 6బి-2-70/బి, పోణంగి రోడ్, దక్షిణ వీధి, పెద్దమ్మవారి గుడి దగ్గర, ఏలూరు, పశ్చిమ గోదావరి జిల్లా. వారి (హౌసింగ్ లోన్ ఖాతా నెం.40635774168, సురక్ష లోన్ ఖాతా నెం.40687683101) బకాయి మొత్తం తేది.09.10.2023 నాటికి రూ.42,10,887.00 (అక్షరాలా నలభై రెండు లక్షల పదివేల ఎనిమిది వందల ఎనభై ఏడు రూపాయలు మాత్రమే) (మీ తదుపరి చెల్లింపులు ఏమైనా ఉంటే తగ్గించబడును) + తేది.10.10.2023 నుండి భవిష్య వడ్డీ మరియు ఇతర ఖర్చులు, చార్జీలు, నోటీసు అందిన తేది నుండి 60 రోజులలోగా చెల్లించవలసినదిగా తేది.10.10.2023 న సెక్షన్ 13(2) ప్రకారం డిమాండ్ నోటీసు జారీచేయడమైనది.

ఋణగ్రహీతలు / హామీదారులు బకాయి సొమ్మును తిరిగి చెల్లించుటలో విఫలమైనందున ఈ దిగువ సంతకందారుడు సదరు చట్టములోని రూల్స్ నందలి రూల్స్ 8 & 9 లతో చదివే సదరు సెక్షన్ 13(4) ప్రకారము తే.15.12.2023న దిగువ పేర్కొన్న ఆస్తిని లాంఛనప్రాయంగా స్వాధీనత తీసుకోవడమైనదని ప్రత్యేకంగా ఋణగ్రహీతలు/హామీదారులకు మరియు సాధారణ ప్రజానీకానికి ఇందుమూలముగా తెలియజేయడమైనది.

ఋణగ్రహీతలు / హామీదారులు ఈ ఆస్తి విషయమై ఎవరు ఎటువంటి లావాదేవీలు జరుపరాదని, ఎటువంటి లావాదేవీలైనా బకాయి మొత్తం తేది.09.10.2023 నాటికి రూ.42,10,887.00 (అక్షరాలా నలభై రెండు లక్షల పదివేల ఎనిమిది వందల ఎనభై ఏడు రూపాయలు మాత్రమే) (మీ తదుపరి చెల్లింపులు ఏమైనా ఉంటే తగ్గించబడును) + తేది.10.10.2023 నుండి భవిష్య వడ్డీ మరియు ఇతర ఖర్చులు, చార్జీలు స్టేట్ బ్యాంక్ ఆఫ్ ఇండియా, ఏలూరు మెయిన్ బ్రాంచ్, ఏలూరు, ఏలూరు జిల్లా వారి చార్జీకి లోబడి వుండునని ఇందుమూలముగా ప్రత్యేకించి ఋణగ్రహీతలు/హామీదారుకు మరియు సాధారణ ప్రజానీకానికి హెచ్చరించడమైనది.

ఋణగ్రహీతలు సెక్యూర్డు ఆస్తుల విమోచనకు కొరకు గడువు విషయమై సదరు చట్టంలోని సెక్షన్ 13 యొక్క సబ్-సెక్షన్ (8)లోని నిబంధనలు గమనించవలెను.

స్థిరాస్తి వివరములు

పశ్చిమ గోదావరి జిల్లా, ఏలూరు, ఏలూరు మండలం, వెంకటాపురం గ్రామ పంచాయితీ, రెవెన్యూ గ్రామము, బ్లాక్ నెం.8, స్వర్ణాంధ్ర నగర్, ఆర్‌ఎస్ నెం.661/1, సమీప రోడ్ నెం.11–68, ప్లాటు నెం.57 నందు 288 చ.గజాల విస్తీర్ణం గల ఆర్‌సీసీ రూఫ్డ్ రెసిడెన్షియల్ గ్రౌండ్ & ఫస్ట్ ఫ్లోర్ సెమి ఫినిష్డ్ భవనము యావత్తు ఆస్తి (**రిజిస్టర్డ్ అమ్మకపు దస్తావేజు నెం.13331/2021, తేది.10.12.2021 ప్రకారం) శ్రీమతి మైలవరపు వెంకట కనక దుర్గ లక్ష్మి, భర్త :** ప్రభాకర రావు గారికి చెందినది. హద్దులు : తూర్పు : ఎవరుల ఆస్తి, పడమర: 40 అడుగుల వెడల్పు గల రోడ్, దక్షిణం : ప్లాటు నెం.58, ఉత్తరం : ప్లాటు నెం.56.

ప్రదేశం : ఏలూరు — సం/-అధీకృత అధికారి

తేది : 15.12.2023 — స్టేట్ బ్యాంక్ ఆఫ్ ఇండియా

బహిరంగ వేలం ప్రకటన

ది.బొమ్మిడి విశాల సహకార పరపతి సంఘం. రి॥నెం. 2401– బొమ్మిడి

ఏలూరు జిల్లా, ఉంగుటూరు మండలం, బొమ్మిడి గ్రామములో గల బొమ్మిడి విశాల సహకార పరపతి సంఘ ఆఫీసు భవనము నందు ఈ దిగువ తెలిపిన బకాయి బాకీదారులు సదరు సంఘములో ఋణము తీసుకొని తిరిగి చెల్లించకపోవుట వలన వీరు సంఘమునకు తనఖా పెట్టబడిన స్థిరాస్తులను డిప్యూటి రిజిస్ట్రార్/ఆఫీసర్ ఆన్ స్పెషల్ డ్యూటి,జిల్లా సహకార కేంద్ర బ్యాంకు, ఏలూరు వారి ఉత్తర్వులు ప్రకారము ది.26.12.2023, 27.12.2023, మంగళవారం, బుధవారం తేదీలలో జిల్లా సహకార కేంద్ర బ్యాంకు ఏలూరు సేల్ ఆఫీసర్ వారిచే బొమ్మిడి ఎల్.ఎస్.సి.ఎస్. ఆఫీసు భవనము నందు బహిరంగముగా వేలము వేయబడును. కావున ఆసక్తి కలవారు వేలము పాటలో పాల్గొనవచ్చును.

వ.నెం.	ఇ.పి.నెం.	బాకీదారు పేరు	ఆస్తి ఉన్న గ్రామం	సర్వే నెం.	విస్తీర్ణం (యం.సెం)	సరిహద్దులు	చెల్లించవలసిన మొత్తం రూపాయలు	వేలం వేయు తేది, సమయము
1.	2428 / 22-23	గన్నాబత్తుల శ్రీదేవి భర్త: శ్రీనివాసరావు జట్లపాలెం	జట్లపాలెం	ఆర్. ఎస్.నెం. 32/1 32/4	య. 0-50 య.0-75	తూ :సిక్కిన గోవిందయ్య ప: కట్టబోయిన నాగేశ్వరరావు ద :చెరువు గట్టు ఉ :కట్టబోయిన సత్యనారాయణ	రూ.11,29,239/- (+) తదుపరి వాయిదాలు (+) తదుపరి వడ్డీ (+) ఇతర ఖర్చులు	తేది.26-12-2023 సమయం ఉ.11.30 లకు బొమ్మిడి విశాల సహకార పరపతి సంఘం నందు
2.	1547/ 20-21	ముత్యాల నందిని భర్త : దుర్గాప్రసాద్ బొమ్మిడి	బొమ్మిడి	ఆర్. ఎస్.నెం. 35/1ఏ	య. 0-57 1/2	తూ :కె. శ్రీరామచంద్రమూర్తి ప: పి.నారాయుడు ద :యం. సునీత ఉ :పుంత	రూ.1,20,712/- (+) తదుపరి వాయిదాలు (+) తదుపరి వడ్డీ (+) ఇతర ఖర్చులు	తేది.26-12-2023 సమయం ఉ.12.30 లకు బొమ్మిడి విశాల సహకార పరపతి సంఘం నందు
3.	2436/ 22-23	అచ్యుత చంద్రావతి భర్త : కృష్ణారావు అవపాడు	అవపాడు	ఆర్. ఎస్.నెం. 267/3ఏ 28/1 22/3బి 19/3డి	య.2.67	తూ : పుంత ప : ఎ. రామారావు స్థలం ద : ఎ. శేషారత్నం స్థలం ఉ :ఎ. శేషారత్నం స్థలం	రూ.2,79,648/- (+) తదుపరి వాయిదాలు (+) తదుపరి వడ్డీ (+) ఇతర ఖర్చులు	తేది.26-12-2023 సమయం మ.2.30 లకు బొమ్మిడి విశాల సహకార పరపతి సంఘం నందు
4.	3441 / 22-23	అచ్యుత కృష్ణారావు తండ్రి : బ్రహ్మన్న అవపాడు	అవపాడు	ఆర్. ఎస్.నెం. 28/1 22/3బి 19/3డి 19/3ఇ	య.1.70	హద్దులు కలవు	రూ.1,07,592/- (+) తదుపరి వాయిదాలు (+) తదుపరి వడ్డీ (+) ఇతర ఖర్చులు	తేది.26-12-2023 సమయం 4.00 లకు బొమ్మిడి విశాల సహకార పరపతి సంఘం నందు
5.	3440 / 22-23	అచ్యుత లక్ష్మి భర్త : నాగేశ్వరరావు అవపాడు	అవపాడు	ఆర్. ఎస్.నెం. 309	య.1-00	తూ : చెరువు ప : బి.సత్యనారాయణ ద : పోరంబోకు స్థలం ఉ :అచ్యుత రామకృష్ణ	రూ.92,506/- (+) తదుపరి వాయిదాలు (+) తదుపరి వడ్డీ (+) ఇతర ఖర్చులు	తేది.26-12-2023 సమయం 4.30 లకు బొమ్మిడి విశాల సహకార పరపతి సంఘం నందు
6.	3429 / 22-23	సింగూలూరి భాస్కరరావు తండ్రి : రామచంద్రరావు వి.ఎ.పురం	వి.ఎ.పురం జట్లపాలెం	ఆర్. ఎస్.నెం. 102/4, 481/1, 482/11, 482/12	య.2-44	హద్దులు కలవు	రూ.50,318/- (+) తదుపరి వాయిదాలు (+) తదుపరి వడ్డీ (+) ఇతర ఖర్చులు	తేది.27-12-2023 సమయం 11.00 లకు బొమ్మిడి విశాల సహకార పరపతి సంఘం నందు
7.	3452 / 22-23	కుంపట్ల చిన్న వెంకన్న తండ్రి : రామన్న ఉప్పాకపాడు	బాదంపూడి	ఆర్. ఎస్.నెం. 335/3	య.0-50	తూ : యస్.వీర వెంకయ్య ప : యం. సుబ్బారావు ద : కె. పెద్ద వెంకన్న ఉ :యం.కృష్ణమూర్తి	రూ.28,519/- (+) తదుపరి వాయిదాలు (+) తదుపరి వడ్డీ (+) ఇతర ఖర్చులు	తేది.27-12-2023 సమయం 11.30 లకు బొమ్మిడి విశాల సహకార పరపతి సంఘం నందు
8.	2437 / 22-23	సిద్రా పెద్ద వీరన్న తండ్రి : కొండయ్య ఉప్పాకపాడు	బాదంపూడి	ఆర్. ఎస్.నెం. 454/4 453/3 464/1 453/2	య.1-74	హద్దులు కలవు	రూ.2,05,897/- (+) తదుపరి వాయిదాలు (+) తదుపరి వడ్డీ (+) ఇతర ఖర్చులు	తేది.27-12-2023 సమయం 12.00 లకు బొమ్మిడి విశాల సహకార పరపతి సంఘం నందు
9.	1554 / 20-21	సిద్రా నాగేశ్వరరావు తండ్రి : కొండయ్య ఉప్పాకపాడు	బాదంపూడి	ఆర్. ఎస్.నెం. 394/1	య.0-78	తూ : సి.హెచ్. మంగయ్య ప :యం.బుచ్చియ్య ద: ఎస్.సత్యనారాయణ ఉ :ఎస్.పెదవీరన్న	రూ.36,470/- (+) తదుపరి వాయిదాలు (+) తదుపరి వడ్డీ (+) ఇతర ఖర్చులు	తేది.27-12-2023 సమయం 12.30 లకు బొమ్మిడి విశాల సహకార పరపతి సంఘం నందు

షరతులు : 1.వేలములో పాల్గొనదలచిన వారు వేలము వేయు అధికారి వద్ద రూ.10,000/-లు దరావత్తు చెల్లించి పాల్గొనవలెను. పాన్ కార్డు మరియు ఆధార్ కార్డు తప్పని సరిగా తీసుకురావలెను.
2. వేలము పాట అయిన వెంటనే హెచ్చుపాటదారులకు వేలము ఖరారు చేయబడును.
3. సదరు పాట సొమ్ములో 15 శాతం వాటా వేలం పూర్తి అయిన వెంటనే చెల్లించవలెను. సొమ్మును వేలము జరిగిన 15 రోజులలో పూర్తిగా చెల్లించవలెను.
4. డిప్యూటీ రిజిస్ట్రార్/ఆఫీసర్ ఆన్ స్పెషల్ డ్యూటీ డి.సి.సి. బ్యాంకు ఏలూరు నుండి క్రియదస్తావేజును సొంత ఖర్చులపై రిజిస్ట్రేషన్ చేయించుకొనవలెను.
5. వేలము పాట ఏ కారణము చూపకనే రద్దు పరుచుటకుగాని వాయిదా వేయుటకుగాని సేల్ ఆఫీసర్ వారికి సర్వహక్కులు ఉన్నవి.
6. వేలమునకు సంబంధించిన వివరములు సేల్ ఆఫీసర్ ద్వారా గాని బొమ్మిడి విశాల సహకార పరపతి సంఘం సెక్రటరీ వారి ద్వారా తెలుసుకొనవలెను.
7. పాటదారులు ఎవరు హాజరుకాని యెడల సదరు వేలం వేయు ఆస్తులు సంఘమునకు దాఖలు చేయబడును.
8. బాకీదారులు తనఖా పెట్టబడిన పై స్థిరాస్తిపై మరి ఏయితర బకాయిలు ఉన్నను పాట సొమ్ము నుండి వసూలు చేయబడును.

బొమ్మిడి విశాల సహకార పరపతి సంఘం — సం/– వెలగల నర్సిరెడ్డి
సి.ఇ.ఓ. — సేల్ ఆఫీసర్
డి.సి.సి.బి.తాడేపల్లిగూడెం